


నేడు-
భావ విప్లవం - భాషా విప్లవం - సాంఘిక చైతన్యం
అంటూ ఎందరెందరో కలం పడుతున్నారు;
గళం విప్పుతున్నారు.

కాని, నాడే-1684-1712 ప్రాంతంలోనే
'నారీ విప్లవం'కి నాంది పలికారు-
నాటకాన్ని, యక్షగానాన్ని వేదికగా
ఎన్నుకున్నారు.

అదీ-
తమిళ దేశమైన తంజావూరును ఏలిన మరాఠా మహారాజా-
నాడే తెలుగులో యక్షగానాలు, నాటకాలు వ్రాశారు
వాటిలో ఒకటి -

# సతి దాన శూరము

వచ్చే సంచికలో

# నాసా

రాత్రి ఎనిమిదిన్నర అయింది.

అనసూయా మోహన్ లిద్దరూ టి.వి. ముందు కూర్చొని భోజనం చేస్తు న్నారు.

టి.వి.లో బుద్ధ భగవానుని విలువైన విగ్రహం చూపిస్తున్నారు. చాలా అందంగా వుంది.

'ఏమా! ఆ విగ్రహం చూశావా? చాలా బాగుంది కదూ?! దానిని మనిద్దరం కలిసి చూశాం. ఎక్కడో చెప్పుకో చూద్దాం."

"మనం అసలు చూడలేదే."

"లేదు. చూశాం. నాలుగేళ్ళ క్రితం మనిద్దరం ఒకచోట ఆ విగ్రహాన్ని చూశాం."

"నాకు జ్ఞాపకం లేదు. మీరే చెప్పండి."

" 'నాసా'లో చూశాం గుర్తుందా?"

"నాసానా. అది అమెరికాలో కదా వుండేది. మన కంత భాగ్యమా?!"

"అవును నాసాలోనే చూశాం."

"చాల్లే ఊర్కోండి. మా అమ్మగారింటికి పంప మంటే పంపలేరు గానీ... ఇక నాసాకు పిల్చు కెళ్లారంట... ఏడ్చినట్లే వుంది"

"అబ్బ! మాట మాట్లాడితే అమ్మగారిల్లే జ్ఞాపకం వస్తుంది మీ ఆడవాళ్ళకి. నాసా అనేది మన ఆంధ్ర ప్రదేశ్‌లోనే వుంది తెలుసా?"

"సరేలే! ఇంకా నయం. మన ఇంటి పెరట్లో అనలేదు."

"నిజంగానే... నాసా ఆంధ్రప్రదేశ్‌లోనే వుంది. మనం వెళ్ళి చూశాం కూడా,"

"సరేలే!... ఊరకే నన్ను ఉడికించక ఎక్క డుందో చెప్పు త్వరగా"

"హ్హా... హ్హా... చెప్పేస్తున్నా... 'నాసా' అంటే నాగార్జునసాగర్ అని అర్థం. నాగార్జున కొండ లోని మ్యూజియంలో చూశాం ఆ బుద్ధ భగవానుని విగ్రహం."

అంతే అంతవరకూ వాళ్ళ వైపే చూస్తున్న టి.వి. లోని ఆ బుద్ధ భగవానుడు టక్కున మాయమై పోయాడు.

— మద్దిరాల చంద్రమోహన్

### బద్ధకం

మొన్న బద్ధకస్తుల ఆటల పోటీలు జరిగాయి కదా! నువ్వు పాల్గొనలేదు ఎందు కని" ప్రశ్నించాడు గోపాలం.

"ఎంట్రీ పంపుదాం, పంపుదాం అంటూ బద్ధ కించానోయ్" జవా బిచ్చేడు భూపాలం.

— హేమ